తేజస్వి - క్రీడా / సినిమా

తెలుగు దినపత్రిక

బుధవారం | 28 అక్టోబర్ 2026 (టీ మీడియా అనుబంధం) క్రీడలు | సినిమాలు | పేజ్ 7

అతడిలో యువీ, ధోని లక్షణాలు ఉన్నాయి

తిలక్ వర్మను ప్రశంసించిన సురేష్ రైనా

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: న్యూజిలాండ్‌తో జరిగిన రెండో కీ20 మ్యాచ్‌లో భారత్ జట్టు చివరి వరకు పోరాడి విజయం సాధించింది. చివరి ఓవర్లలో భారత యువ క్రికెటర్లు తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి కలిసి మ్యాచ్‌ను విజయం వైపు నడిపించారు. వీరి ప్రదర్శనపై మాజీ క్రికెటర్ సురేష్ రైనా ప్రశంసల వర్షం కురిపించాడు.

న్యూజిలాండ్‌పై అద్భుతంగా ఆడి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా తిలక్ వర్మలో మాజీ దిగ్గజాలు యువరాజ్ సింగ్, ఎంఎస్ ధోనీల తరహా లక్షణాలు ఉన్నాయన అభిప్రాయపడ్డాడు.



అలాగే నితీశ్ సానుకూల దృక్పథాన్ని, భువనేశ్వర్ కుమార్ పునరాగమనాన్ని, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వాన్ని కూడా ప్రశంసించాడు.

తెలంగాణ స్టేట్ చెస్ విన్నర్లు కీర్తి, శరణ్య



హైదరాబాద్, అక్టోబర్ 28: తెలంగాణ రాష్ట్ర మహిళల చెస్ ఛాంపియన్‌షిప్‌లో గంటా కీర్తి, గాదే శరణ్య ఉమ్మడి విజేతలుగా నిలిచారు. హైదరాబాద్ బోట్ క్లబ్ వేదికగా సోమవారం ముగిసిన ఈ టోర్నమెంట్‌లో ఆఖరి రౌండ్, బ్లిట్జ్ బ్రేక్రేకర్ ముగిసే సమయానికి ఇద్దరూ 5.5 పాయింట్లతో సమంగా నిలిచి ట్రోఫీని పంచుకున్నారు.

సెమీస్‌కు భారత కబడ్డీ జట్లు



న్యూఢిల్లీ, అక్టోబర్ 28: కామన్వెల్త్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. క్వార్టర్స్ పోరులో భారత మహిళల జట్టు 38-10తో నైజీరియాపై అలవోక విజయం సాధించింది. ఆ వెంటనే మెన్స్ టీమ్ సైతం 50-23తో నైజీరియాపైనే విజయడుండుభి మోగించి సెమీస్ బెర్తును ఖాయం చేసుకుంది. సెమీస్‌లో పురుషుల జట్టు మంగళవారం టాంజానియాతో తలపడనుంది.

మెగాస్టార్ చిరంజీవి ఓటీటీ ఎంట్రీ



హైదరాబాద్, అక్టోబర్ 28: వెండితెరపై తిరుగులేని స్టార్‌డమ్‌ను సంపాదించుకున్నారు మెగాస్టార్ చిరంజీవి. దాదాపు 5 దశాబ్దాల సుదీర్ఘ సినీ ప్రస్థానంలో నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. 'మీలో ఎవరు కోటీశ్వరుడు' షోకు హోస్ట్‌గా వ్యవహరించి బుల్లితెరపైనా తనదైన ముద్ర వేశారు. అయితే ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్, ద్వారా ఆయన మెగా ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇండస్ట్రీలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా ఈ ప్రాజెక్టుకు 'మెగావర్స్' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను కూడా ఖరారు చేసినట్లు టాక్ వినిపిస్తోంది.



'మాటల్లో చెప్పలేకే గతేడాది గ్లింప్స్ వదిలాం'

వారణాసి సినిమాపై రాజమౌళి ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్టోబర్ 28: దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'వారణాసి' సినిమాపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. టెటీపీటీవీ జపాన్‌లో ఇచ్చిన యూట్యూబ్ ఇంటర్వ్యూలో రాజమౌళి ఈ సినిమా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "వారణాసి కథ, విజువల్ ప్రపంచాన్ని మాటల్లో పూర్తిగా వివరించడం చాలా కష్టం. అందుకే గతేడాది గ్లింప్స్ విడుదల చేసాము. ఆ చిన్న గ్లింప్స్ ద్వారా సినిమా ఎలాంటి అనుభూతిని ఇవ్వబోతుందో ప్రేక్షకులకు తెలియజేయాలనుకున్నాం"